

రూ.16 కోట్లతో నిర్మించిన మాతాశిశు ఆసుపత్రి



రూ.16.80 కోట్లతో కాగ్నానదిపై నిర్మించిన వంతెన



రూ.25 కోట్లతో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల

# తాండూరు.. ప్రగతి జోరు

- రూ.1648.12 కోట్లతో సంక్షేమ పథకాల కల్పన
- పల్లెలు, పట్టణాల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు
- అనతి కాలంలోనే తాండూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటున్న ప్రజలు

## నియోజకవర్గంలో తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి

తాండూరు, నవంబర్ 21: తాండూరు నియోజకవర్గం గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో ఎంతో అభివృద్ధి చెందింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత తాండూరు రూపురేఖలే మారిపోయాయి. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు తాండూరుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో తాండూరు అభివృద్ధి ప్రగతికి సోపానంగా మారింది. విద్య, వైద్యంతోపాటు పల్లె, పట్టణంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. బీఆర్‌ఎస్ సర్కార్ చేపట్టిన రూ.1672.49 కోట్ల అభివృద్ధి పనులతో తాండూరు నియోజకవర్గం కొత్తరూపును సంతరించుకున్నది. పేద ప్రజలకు మేలు చేసేందుకు రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేయడంతో బీఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సమైక్య రాష్ట్రంలో నియోజకవర్గ అభివృద్ధిలో జరిగిన అన్యాయాన్ని, వివక్షను స్వరాష్ట్రంలో బీఆర్‌ఎస్ రూపుమాపడంతో అనతి కాలంలోనే తాండూరు అభివృద్ధి చెందిందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే తాండూరు మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.



రూ.18 కోట్లతో నిర్మించిన మైనార్టీ గురుకులం

### తాండూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రస్థానం

ప్రత్యేక అభివృద్ధి నిధి కింద తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.143.50 కోట్లు ఏకకాలంలో మంజూరయ్యాయి.

| అభివృద్ధి పనులు | మంజూరు (రూ.) |
|---|---|
| గ్రామపంచాయతీల్లో మౌలిక వసతులు | 50 లక్షలు |
| మిషన్ భగీరథ పథకం పనులకు | 39 కోట్లు |
| పాత తాండూరు రైల్వే వంతెన నిర్మాణానికి | 74 కోట్లు |
| ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి | 25 కోట్లు |
| ప్రధాన రోడ్ల విస్తరణకు | 37 కోట్లు |
| పట్టణ రోడ్ల అభివృద్ధికి | 25 కోట్లు |
| శివారు రోడ్ల అభివృద్ధికి (విలేమూన్ స్కూల్-ఖాంజాపూర్ గేట్) | 22 కోట్లు |
| బైపాస్ రోడ్డుకు | 100 కోట్లు |
| మాతా శిశు ఆస్పత్రి నిర్మాణానికి | 16 కోట్లు |
| తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి | 4 కోట్లు |
| ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి | 2 కోట్లు |
| అదనపు గదులు, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు | 1.60 కోట్లు |
| గ్రామపంచాయతీల ట్రాక్టర్ల కొనుగోలుకు | 8 కోట్లు |
| ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి | 9 కోట్లు |
| వ్యవసాయ గోదాంల నిర్మాణాలకు | 80 లక్షలు |
| మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి | 35 కోట్లు |
| చిలుకవాగు అభివృద్ధికి | 16 కోట్లు |
| హిందూ, ముస్లిం శ్మశాన వాటికలకు | 2 కోట్లు |
| ఖాంజాపూర్‌గేట్ సమీపంలోని ఈద్గా అభివృద్ధికి | 25 లక్షలు |
| ముస్లిం శ్మశానవాటిక దుకాణాల నిర్మాణానికి | 50 లక్షలు |
| అంతారం సమీపంలో అర్బన్ పార్కుకు | 2 కోట్లు |
| తాండూరులో ఐటీఐ కళాశాలకు | 3 కోట్లు |
| నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణానికి | 10 కోట్లు |
| మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల అభివృద్ధికి | 36 కోట్లు |
| తాండూరు పట్టణంలోని ఆలయాల అభివృద్ధికి | 2 కోట్లు |
| ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు | 15 లక్షలు |
| ఆదర్శ తులసీనగర్‌లో కేసీఆర్ థీమ్ పార్కుకు | 6 కోట్లు |
| నూతన గ్రంథాలయ భవనానికి | 1.50 కోట్లు |
| మైనార్టీ భవన నిర్మాణానికి | కోటి |
| అంబేద్కర్ భవన నిర్మాణానికి | 2 కోట్లు |
| బీసీ సమీకృత భవన నిర్మాణానికి | 2 కోట్లు |
| బంజారా భవన నిర్మాణానికి | 2 కోట్లు |
| ముక్తిధామ్ నిర్మాణానికి | 1.35 కోట్లు |
| ప్రధాన రోడ్లపై మొక్కలు, డిజైన్లకు | 2 కోట్లు |
| తాండూరులోని ఈద్గా అభివృద్ధికి | 50 లక్షలు |
| మైనార్టీల శ్మశానవాటిక అభివృద్ధికి | 50 లక్షలు |
| బీసీల వైకుంఠధామం అభివృద్ధికి | 2 కోట్లు |
| మైనార్టీ పాఠశాల నిర్మాణానికి | 18 కోట్లు |
| 87 చెరువుల్లో 1.89 కోట్ల చేపపిల్లల పంపిణీకి | 70.37 కోట్లు |
| 92 పంచాయతీల నిర్మాణం, మరమ్మతులకు | 18.77 కోట్లు |
| 83 బస్ షెల్టర్ల నిర్మాణాలకు | 2.49 కోట్లు |
| రైతు వేదిక నిర్మాణాలకు | 5 కోట్లు |
| తాండూరులో ఎన్‌హెచ్ రోడ్డుకు | 631 కోట్లు |



రూ.13.40 కోట్లతో జీవన్గి వాగుపై నిర్మించిన బ్రిడ్జి

### తాండూరు మండలంలో రూ.236.14 కోట్లతో..

33 పంచాయతీలకు రూ16.50 కోట్లు, జినుగుర్తి సమీపంలో మైనార్టీ భవన నిర్మాణానికి రూ.18 కోట్లు, జినుగుర్తి-తట్టేపల్లి రోడ్డుకు రూ.26 కోట్లు, తాండూరు-తొర్మామిడి రోడ్డు అభివృద్ధికి రూ.24 కోట్లు, అంతారం సమీపంలో ఆటోనగర్ ఏర్పాటుకు రూ.12.26 కోట్లు, గిరిజన పాఠశాల నిర్మాణానికి రూ.4.50 కోట్లు, అదనపు గదుల నిర్మాణానికి రూ.5 కోట్లు, ప్రహరీ నిర్మాణానికి రూ.75 లక్షలు, నాపరాయి పారిశ్రామికవాడకు రూ.50 కోట్లు, గౌతాపూర్-కరణ్‌కోట్ రోడ్డుకు రూ.5 కోట్లు, బెల్కటూర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.30 కోట్లు, నారాయణపూర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.9.20 కోట్లు, చిట్టిఘనాపూర్ వాగులో చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.5.80 కోట్లు, ఎల్మకన్నె వాగులో చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.7.30 కోట్లు, చంద్రవంచ వాగులో చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.8.74 కోట్లు, ఖాంజాపూర్ వాగులో చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.7.67 కోట్లు, బొంకూరు-బిజ్వార్ మధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.85 కోట్లు, మండల పరిధిలోని 12 రోడ్లకు రూ.19.40 కోట్లు, చంద్రవంచ దగ్గర విద్యుత్ సబ్‌స్టేషన్‌కు రూ.2.34 కోట్లు, జినుగుర్తి వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్‌కు రూ.2.48 కోట్లు, పర్వతాపూర్-చింతామణిపట్నం రోడ్డుకు రూ.5 కోట్ల నిధులు కేటాయించారు.



తాండూరులో నిర్మించిన భారీ మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు

### తాండూరు నియోజకవర్గంలో రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు

ప్రత్యేక రాష్ట్రం సాధించిన తరువాత సీఎం కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణలో ఇంటింటికీ చేరుతున్నాయి. అందులో భాగంగానే తాండూరు నియోజకవర్గంలో తొమ్మిదిన్నరేండ్ల పాలనలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు అందజేశారు.

| లబ్ధిదారులు | అందజేత (రూ.) | పథకం |
|---|---|---|
| 30,463 | 390 కోట్లు | ఆసరా పింఛన్లు |
| 52,199 | 675 కోట్లు | రైతు బంధు |
| 1,252 | 65 కోట్లు | రైతు బీమా |
| 19,598 | 125 కోట్లు | రుణమాఫీ |
| 3000 | 90 కోట్లు | గృహలక్ష్మి |
| 112 | 1.12 కోట్లు | మైనార్టీ బంధు |
| 4,201 | 5 కోట్లు | కేసీఆర్ కిట్స్ |
| 10,407 | 96 కోట్లు | కల్యాణలక్ష్మి షాదీముబారక్ |
| 1700 | 170 కోట్లు | దళిత బంధు |
| 500 | 5 కోట్లు | బీసీ బంధు |
| 2004 | 26 కోట్లు | గొర్రెల పంపిణీ |

అదేవిధంగా 5,705 రైతుల వద్ద వరి కొనుగోలు, 2,531 మందికి న్యూట్రిషన్ కిట్స్, 24,837 మందికి కంటి వెలుగు, 48 మందికి 88.02 ఎకరాల పోడుభూముల పంపిణీ, 87 చెరువుల్లో 1.89 కోట్ల చేపపిల్లల వదిలివేత తదితర పథకాలను చేపట్టారు.




### యాలాల మండలంలో రూ.97.77 కోట్లతో..

37 పంచాయతీలకు రూ18.50 కోట్లు, కోకట్ వాగులో చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.9.62 కోట్లు, మండల పరిధిలోని 9 రోడ్లకు రూ.14.42 కోట్లు, జుంటుపల్లి వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.2.99 కోట్లు, తాండూరు-కొడంగల్ మార్గంలోని కాగ్నానదిపై వంతెన నిర్మాణానికి రూ.16.80 కోట్లు, బెన్నూరు వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.10.18 కోట్లు, బాగాయిపల్లి-ముద్దాయిపేట్ రోడ్డుకు రూ.5.52 కోట్లు, చెన్నారం-జుంటుపల్లి రోడ్డుకు రూ.2.68 కోట్లు, దేవనూర్, నాగసముందర్ వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.8 కోట్లు, మౌలిక వసతులకు రూ.2 కోట్లు, గోవిందరావుపేట్ సమీపంలో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.5.76 కోట్లు, రాస్నం, యాలాలలో మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.80 లక్షలు, జుంటుపల్లి శ్రీసీతారాముల దేవాలయ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించారు.

### బషీరాబాద్ మండలంలో రూ.68.18 కోట్లతో..

36 పంచాయతీలకు రూ.18 కోట్లు, జీవన్గి వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.8.74 కోట్లు, క్యాద్గిరా సమీపంలోని వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి రూ.4.90 కోట్లు, బషీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.2.34 కోట్లు, 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.10.60 కోట్లు, ఏకాంబరి శ్రీరామలింగేశ్వర దేవాలయ అభివృద్ధికి రూ.50 లక్షలు, మౌలిక వసతుల అభివృద్ధికి రూ.3 కోట్లు, జీవన్గి వాగులో బ్రిడ్జి నిర్మాణానికి రూ.13.40 కోట్లు, మండల పరిధిలోని 4 రోడ్లకు రూ.6.20 కోట్లు, ఇందర్‌చెడ్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.50 లక్షల నిధులు విడుదల చేశారు.

### ఆత్మసాక్షిగా మరింత అభివృద్ధి చేస్తా..

**- పి.రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్యే తాండూరు**



అనతి కాలంలోనే మంత్రి మహేందర్‌రెడ్డి, నేను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి తాండూరును అభివృద్ధి చేశాం. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాం. ఐదేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను. తాండూరు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచేవిధంగా పనిచేశాను. సీఎం కేసీఆర్ సహకారంతో తాండూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేశాను. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాను. ఈ ఎన్నికల్లో మళ్లీ నన్ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. ఆత్మసాక్షిగా మరింత అభివృద్ధి చేస్తాను. నిరంతరం తాండూరు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవకుడిగా పనిచేస్తా.




### పెద్దేముల్ మండలంలో రూ.78.54 కోట్లతో..

ప్రత్యేక అభివృద్ధి నిధిలో భాగంగా 37 పంచాయతీలకు రూ18.50 కోట్లు, కోట్‌పల్లి పరిధిలోని 6 పంచాయతీలకు రూ.3 కోట్లు, పెద్దేముల్, కోట్‌పల్లిలో మౌలిక వసతుల కల్పనకు రూ.2 కోట్లు, పెద్దేముల్‌లో కూరగాయల మార్కెట్‌కు రూ.30 లక్షలు, పెద్దేముల్-సిద్దన్నమడుగు తండా రోడ్లకు రూ.5.79 కోట్లు, మన్‌సాన్‌పల్లి, కందనెల్లి వాగులపై 3 బ్రిడ్జిల నిర్మాణాలకు రూ.15.30 కోట్లు, రోడ్డ మార్గాల అభివృద్ధికి రూ.21.37 కోట్లు, మన్‌సాన్‌పల్లి సమీపంలో చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.8.86 కోట్లు, కందనెల్లి వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్‌కు రూ.2.42 కోట్లు, అంబురామేశ్వర దేవాలయ అభివృద్ధికి రూ.50 లక్షలు, పెద్దేముల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.50 లక్షల నిధులు కేటాయించారు.



రూ.100 కోట్లతో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు